నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 28, ఆగస్టు 2024 పేజీలు - 8

## స్వర్ణగిరి స్వామి వారికి మణిమయ శోభిత స్వర్ణ ఆభరణాలు



భువనగిరి, మేజర్‌న్యూస్ : స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోని శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణ ఆభరణాలతో సుగంద భరిత పుష్పమాలతో అలంకరించి శ్రీ వారి వైభోత్సవ మండపం నందు కొలువు తీర్చి శ్రీ స్వామి వారి నిత్య కళ్యానమహోత్సవాన్ని అర్చక స్వాములు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి మంత్రముగ్ధులైనారు.

# పెండింగ్ కేసులను పరిష్కరించాలి

## రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




*నల్గొండ జిల్లా బ్యూరో*

జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారుతో నిర్వహించిన నెలవారి నేర సమీక్ష సమావేశంలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి అడిగి గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్‌తో పూర్తి పారద ర్శకంగా చేయాలి అన్నారు. కేసు నమోదు నుండి చార్జ్‌షీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పూర్తి చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతై సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండిం గ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. ఫంక్షన ల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్ధవంతమైన సేవలు అందజేస్తూ సత్వర న్యా యం చేసేలా కృషి చేయాలని అన్నారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ గంజాయి రహిత జిల్లాగా ఏర్పాటు చేయాలన్నారు. కమ్యునిటీ పోలీసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటివిలు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి సమయాల్లో పెట్రోలింగ్‌లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్తుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలిసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్య లు తీసుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక, పిడిఎస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోని నియం త్రించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, నేషనల్, స్టేట్ హైవేలో ఉన్న అన్ని బ్లాక్ స్పాట్లను పరిశీలించి ప్రమాదాలకు గల కారణాలను తెలుసుకొని వాటి నియంత్రణకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, ఎస్‌బి డిఎస్పీ రమేష్, నల్గొండ డిఎస్పీ శివరాంరెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, దేవరకొండ డిఎస్పీ గిరిబాబు, సైబర్‌క్రైమ్ డిఎస్పీ లక్ష్మీ నారాయణ, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# యాదాద్రీశున్ని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉంది

## రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహ్మ స్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. మంగళవారం ఉదయం గవర్నర్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ్మస్వామి వారిని దర్శించుకున్నారు. అంతకు ముందు రాష్ట్ర గవర్నర్‌కు ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య, రాష్ట్ర దేవాదాయశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖల కమీషనర్ ఎం.హనుమంతరావు, జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్ గవర్నర్ కు పూల మొక్కలు బహుకరించి స్వాగతం పలికారు. రాష్ట్ర గవర్నర్ వెంట గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.వెంకటేశం, జాయింట్ సెక్రటరీ జె.భవానీ శంకర్, ఉన్నతాధికారులు ఉన్నారు. తొలుత రాష్ట్ర గవర్నర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. వేద పండితులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా స్వామి వారి పుష్కరిణి వద్ద స్నాన సంకల్పన గావించారు. అఖండ జ్యోతి దీపారాధన చేసి మొక్కు టెంకాయ సమర్పించారు. తూర్పు రాజగోపురం ద్వారా గవర్నర్ ఆలయంలోనికి ప్రవేశించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి ఏ.భాస్కర్ రావు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, వేద పండితులు ఆలయ సంప్రదాయంతో పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ ధ్వజ స్తంభం వద్ద మొక్కి తదుపరి స్వామి వారి అంతరాలయంలో అర్చన పూజలు నిర్వహించారు. దర్శనానంతరం గవర్నర్‌కు మహా మండపంలో వేద మంత్రాలతో వేదాశ్వీరచనం గావించడం జరిగింది. రాష్ట్ర దేవాయదాయ శాఖ కమిషనర్ గవర్నర్‌ను శాలువాతో సత్కరించారు. కార్యనిర్వహణ అధికారి స్వామి వారి మెమొంటోను అందచేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మమూర్తి స్వామి వారి ప్రసాదాన్ని గవర్నర్‌కు అందచేశారు. అనంతరం దేవాలయం బయట ఉన్న మీడియాతో రాష్ట్ర గవర్నర్ మాట్లాడారు. తాను యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహ్మస్వామి వారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని, మర్చిపోలేని అనుభూతి పొందానని అన్నారు. ప్రజలందరూ బాగుండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. మళ్లీ ఒకసారి స్వామి వారి దర్శనానికి వస్తానని అన్నారు.

# కోదాడ లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



కోదాడ, మేజర్‌న్యూస్ : ది కోదాడ లారీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం కోదాడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన ఎన్నికల్లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తునం కృష్ణ, ఉపాధ్యక్షులుగా పెద్ది చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా యలమందల నరసయ్య, సహాయ కార్యదర్శులుగా పప్పుల కోటయ్య, సామా వెంకటరెడ్డి, కోశాధికారి షేక్ జానిబాబులు విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గం చేత ఎన్నికల అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ పెద్దలు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం లారీ యజమానుల సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలి అన్నారు. సభ్యులందరూ ఐక్యంగా ఉంటూ ఇతర సంఘాల వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ వారినిశాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లారి అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, ఆవుల రామారావు, పైడిమర్రి వెంకటనారాయణ, అల్తాఫ్ హుస్సేన్, మాజీ అధ్యక్షులు కనగాల నాగేశ్వరరావు, ఓరుగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పివి శ్యామ్ సుందర్ రావు జన్మదిన వేడుకలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ జిల్లా అధ్యక్షులు పివి శ్యాంసుందర్ రావు జన్మదిన వేడుకలను మంగళవారము బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోచంపల్లి పట్టణంలో హమాలీ కూలీ పని చేస్తున్న ఇబ్రాహీం పట్నం బాలచ్చయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఇంటికే పరిమితం అయ్యారు. వారికి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతల రామక్రిష్ణ, కొంతం శంకర్, కేసారం కృష్ణారెడ్డి, బత్తుల జంగయ్య, బండిరాల సుశీల, చింతల ఉపేందర్, కల్కూరి శ్రీకాంత్, ఇబ్రాహీం పట్నం శివ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

***బీబీనగర్ :*** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు పీవీ శ్యామ్





సుందర్‌రావు జన్మదినం సందర్భంగా మంగళవారం బీజేపీ నాయకులు,కార్యకర్తలు రాయగిరిలోని సహోదయ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఎయిమ్స్ ఆసుపత్రి ఆవరణలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం శ్యామ్ సుందర్‌రావును కలిసి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేయించి శాలువతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పొట్ట నవీన్‌కుమార్, దేవరుప్పల శ్రీధర్,దేవరుప్పల పృథ్వీరాజ్,వెంపటి సుదర్శన్, దీకొండ సత్యనారాయణ, శివగోని పొట్ట మహేష్,గణేష్,గోరకంటి శివకుమార్, పొట్ట ప్రవీన్,నాని, శివ, నరేష్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.

***వలిగొండ :*** మండల కేంద్రంలో వలిగొండ మాజీ ఉప సర్పంచ్ మైసొల్ల మత్స్యగిరి



ఆధ్వర్యంలో మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ రాచకొండ కృష్ణ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రేవూరి అమరేందర్, మండల ఉపాధ్యక్షుడు దయ్యాల వెంకటేశం, ఎల్లంకి మురళి, జంగయ్య, రావుల పద్మా రెడ్డి, బుంగ పట్ల మహేష్ పాతకోట నరేష్ కొక్కుల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరారెడ్డి జన్మదిన వేడుకలు

### కట్టెల శివ కుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రముఖ వ్యాపారవేత కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనహృదయ నేత బడుగు బలహీన వర్గాల నాయకుడు ఏట వీరారెడ్డి జన్మదిన సందర్భంగా 19వ వార్డు శ్రీనగర్ కాలనీ నల్గొండ ఘనంగా జన్మదిన వేడుకలు పెద్ద ఎత్తున అట్టహాసంగా ప్రజల కాలనీవాసుల సంరక్షణలో జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కందుల విజయ్ కుమార్ కాంగ్రెస్ సీనియర్ యువజన నాయకులు కొండేటి నరేష్ కుమార్ ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు సురేందర్ నాయక్ మిత్రాస్ యూనిటీ ఆఫ్ యూత్ చైర్మన్ కంబాలపల్లి శ్రీకాంత్, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న ఎస్సీ ఎస్టీ విద్యార్థిని సంఘం స్టీరింగ్ కమిటీ మెంబర్ భాషపాక దుర్గన్న విద్యార్థులు యువకులు మహిళలు పాల్గొని ఏట వీరారెడ్డి, జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.

# అనాధాశ్రమంలో అన్నదానం



కోదాడ, మేజర్‌న్యూస్ : వేడుకల పేరిట డబ్బును వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ పేదలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, రమేష్ అన్నారు. మంగళవారం స్థానిక శనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాథ ఆశ్రమంలో అమెరికాలో ఉంటున్న ఆమె మనవరాలు లషిక మూడవ జన్మదినోత్సవం సందర్భంగా అనాథ పిల్లల మధ్య కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు శనగల జగన్, రాజేష్ సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

***ఘనంగా అంజి గౌడ్ పుట్టినరోజు వేడుకలు***

జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కారంగుల అంజి గౌడ్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మానసిక వికలాంగుల అనాధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. జర్నలిస్టు మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

# కరెంటు సరఫరా కొరకు బుడగజంగాల కుటుంబాలు ధర్నా

నడిగూడెం, మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఎదురుగా ప్రధాన రహదారిపై మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బుడగ జంగాలకు చెందిన కుటుంబాల వారు మా కాలనీకి కరెంటు సరఫరా కల్పించండి అంటూ ధర్నా నిర్యహించారు.కరెంటు సరఫరా లేకపోవటంతో కాలనీలో దోమలు కుట్టి విష జర్వారాల బారిన పడుతున్నామని ఈ మధ్యకాలంలో ఇరువురు పాము,తేలుకాటు గురయ్యారని ప్రస్తుతం వారు చికిత్స పొందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ సరఫరాను నిలిపివేశారని.దీంతో కాలనీలో ఉన్న కుటుంబాలు చీకట్లో భయం భయంగా గడుపుతున్నామన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కొనసాగించాలని కోరారు.ధర్నా చేస్తున్న వారితో స్దానిక ఎస్సైజి అజయ్ కుమార్ మాట్లాడి సమస్యను సంబంధిత విద్యుత్ అధికారి సైదా దృష్టకి తీసుకువెళ్లగా విద్యుత్ అధికారి మాట్లాడుతూ జంగాల కాలనీ వారికి విద్యుత్ మీటర్లు లేవని వారు మీటర్లకు డీడీలు కడితే కరెంటు సరఫరా ఇస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో నిదానం రాములు, ఎలమంద,వెంకన్న,సైదులు , రాజలింగం, చంద్రయ్య, ఉపేందర్, అండలమ్మ, ప్రమీల, లచ్చుమ్మ, కలనీవాసులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు సాతులూరి హనుమంతరావు ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు గురించి సమావేశం నిర్వహించారు. కోదాడ నియోజకవర్గం సభ్యత్వ ఇన్చార్జి ఓరుగంటి కిట్టు మాట్లాడుతూ దేశంలో, ప్రపంచంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వాలతో మొదటి స్థానంలో ఉందని అన్నారు. కోదాడ పట్టణంలో గతం కన్నా అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఓర్సు వేలంగి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఓరుగంటి పురుషోత్తం, కొండ్ల రవికుమార్, గోదేసు లక్ష్మణ్, వంగాల పిచ్చయ్య, పిడతల శంకర్, వేలువలు చిట్టిబాబు,పోల సురేష్,రౌతు కళ్యాణ్,జల్లా జనార్ధన్, చల్లా వెంకటకృష్ణ, వెంకటేష్ యాదవ్,విశ్వేశ్వరరావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు మాకు న్యాయం చేయండి

### సామాజిక కార్యకర్త పందుల సురేష్



మునుగోడు, మేజర్‌న్యూస్ : అధికారులు మాకు న్యాయం చేయండి అని మునుగోడు మండల కేంద్రానికి చెందిన సామాజిక కార్యకర్త పందుల సురేష్ అధికారులను వేడుకున్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన 60 సంవత్సరాల కింద చనిపోయిన వ్యక్తి అక్రమంగా 2017లో వచ్చి ఆ వ్యక్తిని నేనే అని మా భూమిని (ఎకరం ఎనిమిది గుంటలు) అక్రమంగా పట్టా చేయించుకున్నాడనీ అవేదన వ్యక్తం చేశారు. అక్రమదారుని పేరు తండ్రి పేరు సేమ్ ఉండడం వలన ఈ దారుణానికి వడిగట్టాడనీ వెల్లడించారు. గతంలో మునుగోడులో పనిచేసిన తహసీల్దార్ విచారణ చేపట్టకుండా మా భూమిని అక్రమదారులకి అక్రమంగా మా భూమి వారికీ పట్టా చేసాడన్నారు. ఆ విషయం మాకు లేటుగా తెలియడం వలన న్యాయం కోసం కలెక్టర్ దగ్గరికి వెళ్లన్నామని తెలిపారు. కలెక్టర్ దగ్గర నుండి విచారణ జరిపి రికార్డుల నుండి డిలీషాన్ చేయమని లెటర్ ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. న్యాయ విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని కోరారు.

# మహిళా రైతులకు డైరీ పై అవగాహన



పెన్‌పహాడ్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇందిరా మహిళా శక్తిలో భాగంగా మండల సమాఖ్య కార్యాలయంలో పాడి పశువుల లబ్ధిదారులైన మహిళా రైతులకు మంగళవారం మండల వెటర్నరీ డాక్టర్ వెంకన్న ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపిఎం అజయ్ నాయక్ మాట్లాడుతూ మండలానికి పాడి పశువులు కొరకు 60 యూనిట్స్ మంజూ రయినట్లు, మహిళా సంఘంలో సభ్యురాలు ఉండి గతంలో ఒక గేదె ఉన్న వారిని గుర్తించి వారికి ఆ లబ్ధిదారులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన వారికి ఈ పాడి గేదెలను వేరే రాష్టంలో జిల్లా, మండల కమిటీ ఆధ్వ ర్యంలో శ్రీనిధి ద్వారా డబ్బుల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో అనంతారం వెటర్నరీ డాక్టర్ వై కిరణ్ కుమార్, మండల సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, కళ్యాణి, జయమ్మ, ఆశ, అన్ని గ్రామాల విఓఏలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్య హాస్పిటల్‌లో మహిళా మృతి

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆస్పత్రి సిబ్బంది

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యం






మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్ః దామరచర్ల మండలం కేశవపురం గ్రామానికి చెందిన గుంజ మంగ(40) అనే మహిళ మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆసుపత్రి వారి నిర్లక్ష్యం వల్లనే మహిళా మృతి చెందిందని ఆరోపిస్తూ హాస్పిటల్ ముందు బంధువు ఆందోళన, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ఆసుపత్రి యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆందోళనలు చేపట్టారు.

# చెరుకు పెద్ద స్వామి పార్థివ దేహానికి ఘన నివాళులు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని రేవనపల్లి మాజి ఉప సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు చెరుకు పెద్ద స్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో మంగళవారము డిసిసి ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద స్వామి మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. వీరితోపాటు టౌన్ జనరల్ సెక్రెటరీ బండారు ప్రకాష్ రెడ్డి, రావుల జంగయ్య, టింగిల్ కార్ వెంకటేష్, బద్దం రాజేష్, బోయపల్లి మల్లారెడ్డి, ఏనుగు కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, వెంకటేష్, కుమార్ ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని భీమనపల్లి గ్రామానికి చెందిన గూని రాములమ్మ అలియాస్ ఆడవమ్మ మంగళవారము మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు దుర్గా కమిటీ సభ్యులు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గా కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

# అంతర్రాష్ట్ర మాదకద్రవ్యాల స్మగ్లర్ల ముఠా అరెస్ట్



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అంతర్ రాష్ట్ర మాదకద్రవ్యాల స్మగ్లర్ల ముఠాని మంగళవారం భువనగిరి ఎస్‌ఓటి, పోచంపల్లి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 10.2 కిలోల హషీష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 1 కోటి 52 లక్షలు ఉంటుందని తెలిపారు. ఎస్పై కె భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గోవిందరావు, రాంబాబు ఇద్దరూ స్నేహితులు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. ఇద్దరికి వివాహం జరిగి పిల్లలు ఉన్నారు. సులువుగా డబ్బు సంపాదించేందుకు ఇద్దరూ ఈ అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారాన్ని ఎంచుకున్నా రు. నిందితులు ఆంధ్రప్రదేశ్‌లోని తమకు తెలిసిన వ్యక్తుల నుండి హషీష్ ఆయిల్‌ను సేకరించి, అవసరమైన వ్యక్తులకు అధిక ధరలకు విక్రయించేవారని దీనిపై భారీగా లాభం పొందుతున్న వారు భారీ మొత్తంలో హషిష్ ఆయిల్ ని కొనుగోలు చేసి విక్రయించాలని వారు చంటి, లక్ష్మీ నాయుడు వద్ద 10 కిలోల హషిష్ ఆయిల్‌ని తీసుకొని హైదరాబాద్‌కు వచ్చే క్రమంలో కొత్తగూడెం దగ్గర దిగి అక్కడి నుంచి పోచంపల్లి వైపుగా వస్తున్న తరుణంలో పక్కా సమాచారం అందుకున్న భువనగిరి ఎస్‌ఓటి బృందం మరియు పోచంపల్లి పోలీసుల సహాయంతో వారిని పట్టుకు న్నారు. వారి వద్ద నుంచి 1 కోటి 52 లక్షల విలువచేసే హషిష్ ఆయిల్, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీజేపీ సభ్యత్వాలు అత్యధికంగా నమోదు చేయాలి

## చల్ల శ్రీలతరెడ్డి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః నేరేడుచర్ల పట్టణ, మండలంలో భారతీజ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమ వర్క్‌షాప్‌ను పట్టణ పార్టీ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకురాలు, సభ్యత్వ జిల్లా కన్వీనర్ చల్ల శ్రీలతరెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటివారం నుండి అక్టోబర్ 15వ తేది వరకు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. బీజేపీ పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసి నేరేడుచర్ల పట్టణం మండలంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలని అన్నారు. 100 సభ్యత్వాలు చేసిన వారికి క్రియాశీల సభ్యత్వం వస్తుందని, క్రియాశీలక సభ్యత్వం వచ్చిన వారికే పట్టణ, మండల, జిల్లా స్థాయిలో పదవులు వస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరు ప్రతి పోలింగ్ బూత్‌లో సభ్యత్వాలు నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల పట్టణ బిజెపి సభ్యత్వ ఇంచార్జీలుగా తాళ్ల నరేందర్ రెడ్డి, ఊర్మిల రామ్మూర్తి, అమిరెడ్డి శంకర్‌రెడ్డిలను నేరేడుచర్ల మండల సభ్యత్వ చింతలకుండ్ల రాజేష్ రెడ్డి, గోడెట్టి పవన్, చింతలచెరువు సతీష్‌లను నియమించారు. నేరేడుచర్ల పట్టణ మండల అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, పార్దనబోయిన విజయ్‌కుమార్, స్టేట్ కౌన్సిల్ బాల వెంకటేశ్వర్లు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొనతం నాగిరెడ్డి, బిజెపి నాయకులు, పరమేష్ రెడ్డి, బక్కిరెడ్డి, సమ్మెట నాగరాజు, వెన్నమ్ సురేష్, పూర్ణచందర్ రావు, సైదా నాయక్, బాలు నాయక్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సేవలందించడంలో లయన్స్‌క్లబ్ అగ్రగామి

## మల్టీపుల్ కౌన్సిల్ పాస్ట్ చైర్మన్ తీగల మోహన్ రావు



శాలిగౌరారం మేజర్ న్యూస్ః ప్రపంచంలో 220 దేశాల్లో కోట్లాది మందికి నిత్యం సేవలందిస్తున్న లయన్స్‌క్లబ్ గ్రామీణ ప్రాంతాల్లో కూడా సేవలందించడం అగ్రగామి ఉందని రాష్ట్ర మల్లిపుల్ కౌన్సిల్ ఫాస్ట్ చైర్మన్ తీగల మోహన్ రావు అన్నారు. శాలిగౌరారం ప్రాథమిక సహకారంతో డాక్టర్ యానాల మోహన్ రెడ్డి సతీమణి శకుంతల జా పకార్థం ఉచిత కంటి వైద్య శిభిరం, జోన్ చైర్మన్ ఉప్పల వెంకటరమణ తండ్రి బాల నర్సయ్య జ్ఞాకార్థం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ, ఆసుపత్రికి ఈసీజీ మిషన్ అందజేత, వీధి వ్యాపారులకు గొడుగుల పంపిణీ కార్యక్రమాలను తీగల మోహన్‌రావు ప్రారంభించి మాట్లాడారు. సమాజ సేవే పరమావధిగా లయన్స్ క్లబ్ సభ్యులు నిత్యం పట్టణాలను ధీటుగా గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వర్గాలకు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ వారు అనతి కాలంలో విద్యార్థులకు, మహిళలకు, పేద ప్రజలకు సేవలతో పాటు ఆర్థిక సాయం చేయడంలో ముందుందన్నారు. ప్రతివారం ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం గర్వకారణం అన్నారు. కంటి వైద్య శిభిరంలో 200 మందికి పరీక్షలు నిర్వహించి 26 మందికి ఆపరేషన్‌కు చేయడానికి గుర్తించారు. కొంతమందికి కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. అనంతరం శాలిగౌరారంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని లయన్స్‌క్లబ్ భవన నిర్మాణానికి సేకరించిన స్థలాన్ని మోహన్‌రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ జిల్లా 2వ గవర్నర్ కేవ ప్రసాద్, జిల్లా క్యాబినెట్ పాస్ట్ కోశాధికారి దుబ్బాక వెంకటరెడ్డి, రీజన్ చైర్మన్ గుడిపూడి వెంకటేశ్వరరావు, సూర్యాపేట కంటి ఆసుపత్రి ఆర్గనైజర్ ఉప్పల రాజేంద్రప్రసాద్, క్లబ్ అధ్యక్షులు డెంకల సత్యనారాయణ, పాస్ట్ జోన్ చైర్మెన్లు, దేవరశెట్టి శ్రీనివాసులు, ఎర్ర శంభులింగారెడ్డి, గంట అంజిరెడ్డి, చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాసులు, క్లబ్ ఉపాధ్యక్షులు చామల మహేందర్‌రెడ్డి, కార్యదర్శి మారోజు వెంకటాచారి, కోశాధికారి వడ్లకొండ భిక్షం, సభ్యులు దనుక వెంకన్న, గుండ్ల రామ్మూర్తి వావిలాల రామలింగయ్య శర్మ, మురారిశెట్టి క రుణాకర్, దామెర్ల శ్రీనివాస్, మద్ది వెంకటరెడ్డి, దాచావరం జగదీష్ బాబ, జోగు శ్రీనివాస్, బండారు శంకర్, మండల వైద్యాధికారి సూర్య శిల్ప, పిహెచ్‌ఎన్ రాములమ్మ, సూపర్‌వైజర్ మరియా, కంటివైద్య నిపుణులు పవన్ హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# నేనావత్ బాలు నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలి

## నూనె సురేష్





దేవరకొండ మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్రంలో మారుమూల వెనుకబడ్డ దేవరకొండ నియోజకవర్గంలో గెలిచిన ఎమ్మెల్యేకు గత 40 సంవత్సరాల నుంచి మంత్రి పదవి రాకపోవడంతో ఈ ప్రాంతం అన్ని రంగాలలో వెనుకబడిందన్నారు. 1983లో దేవరకొండ నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన రవీంద్ర నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వటం జరిగింది. ఆయన స్థానికేతరుడు కావడంతో దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కాబట్టి పేద బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అభివృద్ధి ప్రధాత, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేసే ప్రజా సేవకుడు దేవరకొండ ఎమ్మెలేయ నేనావత్ బాలు నాయక్ అని కొనియాడారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తూ విద్యార్థినేతగా యువజన కాంగ్రెస్ నేతగా దేవరకొండ మండలం జెడ్పిటిసిగా మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్‌పార్టీ దేవరకొండ నియోజకవర్గం ఇంఛార్జీగా ఒకసారి నల్గొండ జిల్లా పరిషత్ చైర్మన్‌గా పనిచేసి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం జరిగిన శాసనసభ ఎన్నికల్లో రెండవ సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన బాలు నాయక్‌కి రాబోయే తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా మంత్రి పదవి ఇవ్వాలని దళితరత్న అవార్డు గ్ర హీత, కాంగ్రెస్ పార్టీ దేవరకొండ మండల నాయకులు, అడ్వకేట్ నూనె సురేష్ ప్రభుత్వాన్ని కోరారు.

# విద్యార్థులకు అన్ని వసతులు కల్పించాలి

## ఎమ్మెల్యే వేముల వీరేశం

## నియోజకవర్గ బీసీ హాస్టల్ వార్డెన్లతో సమీక్ష



నకిరేకల్ మేజర్ న్యూస్ః నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని బిసి హాస్టల్ వార్డెన్లతో మంగళవారం నాడు ఎమ్మెల్యే వేముల వీరేశం తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, హాస్టల్‌లో ఉన్న సౌకర్యాలను గురించి తెలుసుకోని హాస్టల్‌లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి బెనిఫిట్ విద్యార్థులకు అందించాలని తెలిపారు.

# అత్యధిక సభ్యత్వాలు కలిగినటువంటి పార్టీ ఏదైనా ఉంటే అది బిజెపి మాత్రమే

## ఎంపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అధ్యక్షతన బిజెపి సభ్యత్వ నమోదు కార్యశాల కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా రాజ్యసభ ఎంపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్ పాల్గొన్నారు. ముందుగా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అనంతరం మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో వీరు ప్రసంగిస్తూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగినటువంటి పార్టీ ఏదైనా ఉంటే అది బిజెపి మాత్రమే అదే ఉత్సాహంతో సభ్యత్వాలు భారీగా నమోదు చేయాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ యొక్క రహస్య మిత్రబృందం ఈరోజు కవితా బెయిల్ ద్వారా బయటపడింది. సుప్రీంకోర్టులో ఎమ్మెల్సీ కవిత యొక్క కేసు వాదించింది. మొత్తం కాంగ్రెస్‌కు చెందినటువంటి కపిల్ సిఫాల్ బృందం ఇకనైనా చౌకబారు ఆరోపణలు చేయడం కాంగ్రెస్కు తగదు, దాంతోపాటు మిస్ యూనివర్స్ పోటీలో కూడా రిజర్వేషన్ పెట్టాలని రాహుల్ గాంధీ అనడం అనడం అనేది ఒక హాస్యాస్పదం కులగనన మీరు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎందుకు చేయడం లేదు మొదటగా చేసి చూపెట్టాలి ఎన్నో ఏళ్లుగా దేశాన్ని ఏలింది కాంగ్రెస్ పార్టీ మరి అప్పుడు ఎందుకు కులగలను చేయలేదు. సామాజిక న్యాయం కేవలం బిజెపిలో మాత్రమే ఉందని ఆయన పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంకి కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరు అశోక్ గౌడ్, ఎన్నం శివ, చందా మహేందర్, బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, మండల అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జల్ల భానుచందర్, గజం సంతోష్, పట్టణ ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్, గౌడ్ బోడ రాధా, బీజేవైఎం అధ్యక్షులు బుచ్చిబాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజు నరేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బూడిద నవీన్, దొమ్మాట ప్రభాకర్, పలుగుల సురేష్, ఆకుల దేవేందర్, దొమ్మాట నరేష్, మెరుగు వెంకటేష్, సుదగాని శివ, శివరాత్రి వంశీ, సంద ప్రవీణ్, లక్ష్మయ్య, గోపాల ప్రవీణ్, గాద వంశీ, చింటూ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## ఉద్యమకారుల ఫోరం



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భువనగిరి నియోజకవర్గ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు జోగు అంజయ్య ప్రభుత్వానికి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు చనిపోయారని మరి కొంతమంది ఆర్థికంగా నష్టపోయి రోడ్డున పడ్డారని అలాంటి వారిని గుర్తించి ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ సమరయోధులుగా. గుర్తింపు కార్డులు ఇచ్చి. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారంగా 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలం ఇచ్చి ఆదుకొని ప్రభుత్వం మరో చరిత్ర తిరగరాయాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఇంటలిజెన్స్ ఐసిసిసి, సీఐ కిషన్‌ను అభినందించిన ఇంటెలిజెన్స్ డిజిపి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామానికి చెందిన దుబ్బ కిషన్ హైదరాబాదులో ఇంటలిజెన్స్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా విధులు నిర్వహిస్తూ ఫుల్ మార్తాన్ (42.195కి.మి)పరుగును నాలుగు గంటల 28 నిమిషాల్లో పూర్తి చేసిన సందర్భంగా ఇంటలిజెన్స్ డిజిపి బి.శివధర్ రెడ్డి అభినందించారు. ఇప్పటి వరకు సిఐ కిషన్ హైదరాబాదులో 2021 2022 2023 2024 మొత్తం 4 ఫుల్ మార్తానులను 2023,2024 జనవరిలో ముంబైలో నిర్వహించిన ఫుల్ మార్తానులను పూర్తి చేసి రెండు మెడల్స్‌ను కైవసం చేసుకుని ఇప్పటివరకు ఆయన 6 ఫుల్ మార్తాలను విజయవంతంగా పూర్తి చేసి మెడల్స్ ను సర్టిఫికెట్లను అందుకున్న సందర్భంగా ఆయనను తోటి అధికారులు, స్నేహితులు, గ్రామస్తులు సీఐ కిషన్‌ను అభినందించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆవుల నరసింహా యాదవ్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నీర్నెముల గ్రామంలో మంగళవారం ఐలవ్ నీర్నెముల ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆవుల నర్సింహా మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధికై ఎల్లవేళలా ముందు ఉంటామని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తూ గ్రామానికి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ఎమ్మెల్యే వేముల వీరేశం అండదండలు గ్రామానికి నిండుగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఓర్సు తిరుమలయ్య, ఆవుల మురళి, ఆవుల పర్వతాలు, నోముల స్వామి, సుర్వి బాలరాజు, పాక నరసింహ తదితరులు పాల్గొన్నారు.




# ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహిం చారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చ కులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజ నేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 15,95,705/-

# ఘనంగా మంగళ గౌరీ వ్రతాలు







భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారము మంగళ గౌరీ వ్రతాలు శ్రావణ మంగళ వారం పురస్కరించుకొని దేవాలయం ఆధ్వర్యంలో మంగళ గౌరీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షులు భారత ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి ఇంజమూర్ యాదగిరి, కోశాధికారి గుర్రం కృష్ణ, ధర్మకర్తలు ఆటీ పాముల నాగేష్, మెరుగు యతి నందం, వనం కృష్ణ, చిక్క వెంకటేష్, పెండం పాండు, జిట్ట చంద్రమౌళి, నక్క రామచంద్రం, బడుగు బలమని గుండు జయలక్ష్మి, దునక పద్మావతి, పొట్ట బత్తిని శిరీష తదితరులు పాల్గొన్నారు.

### కవిత బెయిల్ మంజూరు పై

## బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల సంబరాలు



మిర్యాలగూడ టౌన్ మేజర్ న్యూస్: మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బెయిల్ మంజూరుపై మిర్యాలగూ పట్టణం సాగర్ రోడ్డు నందు గాంధీ బొమ్మ దగ్గర బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల బాణా సంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చివరికి న్యాయమే గెలించింది. కడిగిన ముత్యంలాగా బయటకు వస్తది అన్న కెసీఆర్ మాట ను నిజం చేస్తూ రాజకీయ కుట్రలో భాగంగా తెలంగాణ సాధన ఉద్యమ నాయకు రాలును అక్రమ అరెస్ట్ ఏసి 166 రోజులు అకారణంగా రాజకీయ ప్రేరేపిత చర్యల్లో భాగంగా జైల్లో ఉంచి మహిళా అని చూడకుండా ఇబ్బంది గురి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు అన్న బీమోజు నాగార్జున చారి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చట్టిబాబు నాయక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ఎండి ఇలాయాస్ఖాన్, మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పిన్నబో యిన శ్రీనివాస్ యాదవ్, జాగృతి నాయకులు గుండెబోయిన చందు యాదవ్, నాయకులు అయిల వెంకన్న, తిరుమలగిరి వజ్రం, రమావత్ చంటి బీమ్లా నాయక్, బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** శాసన మండలి సభ్యురాలు భారత జాగృతి అధ్యక్షురాలు మాజీ



పార్లమెంట్ సభ్యురాలు కల్వకుంట్ల కవిత సుప్రీంకోర్టు బెయిలు మంజూరి పట్ల తుంగతుర్తి మండల టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బానసంచా కాల్చి సంబరాలు జరుపు కున్నాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీత య్య మాట్లాడుతూ గత ఆరు నెలలుగా కవితకు పట్టిన గ్రహణం నేటితో వీడిందని అన్నారు. కెసిఆర్ కేటీఆర్ కిషోర్ అన్నల నాయకత్వంలో పార్టీ పునరుజివం పోసు కుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపగాని శ్రీనివాస్, తడకమళ్ల రవి కుమార్, గోపగాని వెంకన్న. ఎగురికిరణ్. సోమేశ్ హరినాయక్ పులుసు ఉప్పల య్య వెంకటేష్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



హాలియా, మేజర్‌న్యూస్ : బోయగూడెం గ్రామానికి చెందిన కర్నాటి కవితకి ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సహకారంతో 48 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరు మాళ్ళ వెంకటేశం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కర్నాటి కవిత కుటుం బ సభ్యులు ఆర్థిక సహాయం కోసం తోడ్పాటునందించిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూ ర్తి, దాస వెంకన్న, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వడ్త్య రాజు, అనుముల మండల అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మచ్చ సునీత, ప్రధాన కార్యదర్శి చింతపల్లి రవీందర్, అంజయ్య, ఇస్రం చంద్రయ్య, సైదులు అక్కయ్య బాబు, షాబుద్దీన్, జడ్పీహెచ్ఎస్ హాలియా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

## రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా చలిగంటి పుల్లారావు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సీనియర్ పాత్రికేయులు మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన చలిగంటి పుల్లారావు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఆదివారం సూర్యాపేట జిల్లాలో నిర్వహించిన జిల్లా మూడవ మహాసభల్లో జరిగిన జిల్లా కమిటీ ఎన్నికల్లో ఈ ఎన్నిక జరిగింది ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడు తూ జర్నలిస్టులకు అందుబాటులో ఉండి జర్నలిస్టుల సమస్యల పట్ల టిడబ్ల్యూజేఎఫ్ పక్షాన జిల్లా కమిటీతో కలిసి నిరంతరం పోరాడుతానని తన ఎన్నిక పట్ల సహకరించిన రాష్ట్ర కమిటీకి నూతనంగా మూడోసారి జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన అయితబోయిన రాంబాబు, ప్రధాన కార్య దర్శి బుక్క రాంబాబు జిల్లా కమిటీ, మండల కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. అనంతరం తన తోటి మండల పాత్రికేయ మిత్రులు ఆయనను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. సన్మానించిన వారిలో పాత్రికే యులు, తుమ్మ కొమ్మ సంజయ్,మచ్చ మహేష్, కీర్తి ఎలమంచయ్య, మీసాల నాగయ్య, బొల్లికొండ వీరస్వామి, నీలకంఠం జయ రామకృష్ణ, షేక్ సయ్యద్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో ఉట్లు కొట్టే కార్యక్రమం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో శ్రీ కృష్ణాష్టమి పురస్కరించుకొని ఉట్లు కోట్టే కార్యక్రమం నిర్వహించారు. చింతపల్లి గట్టుపత్తి వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకొని ఉట్లు కొట్టారు. చింతపల్లి గ్రామంలోని వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, పురోహితులు పాల్గొన్నారు. అదేవిధంగా మాల్ వెంకటేశ్వర్ నగర్ కొండపైన ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మన్ ఆధ్వర్యంలో ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, పూజారి పాండియన్ తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడిగా షేక్ నయీామ్



కోదాడ, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడిగా షేక్ నయీామ్ ను మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నియమించారు. మంగళవారం కోదాడలో పార్టీ ముఖ్య నాయకు లతో జరిగిన సమావేశంలో నయీామ్‌ను ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నయీామ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా పార్టీలో పని చేస్తున్న తనపై నమ్మకంతో పార్టీ అధ్యక్షుడు పదవి ఇచ్చినందుకు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు, సమన్వయకర్త పైడిమరి సత్తిబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలో అన్ని వర్గాల వారిని కలుపుకొని పట్టణంలో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే అన్ని వార్డుల్లో కమిటీలు పూర్తి చేసుకుని ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామన్నారు. పట్టణంలో పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తానని తెలిపారు.

## సుర్వి శ్రీలేఖకు సన్మానం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన సుర్వి శ్రీలేఖ శ్రవణ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్‌లో సెలెక్ట్ అయినందున, మంగ ళవారం సుర్వీ శ్రీలేఖను, తెలంగాణ ఉద్యమ ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్, హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ చాంద్, గౌడ సంఘ జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంచారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దొరలు దోచలేరు దొంగలెత్తుకపోరు చదువు,ఇష్టపడి చదువును కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చును అని సాధ్యం కానిది ఏమీ లేదని, అన్నారు. ఈ సందర్భంగా శ్రీలేఖను అడ్వకేట్ కోనూరు శ్రీనివాస్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సుర్వీ కృష్ణ, సర్ద కృష్ణ, చింటూ తదితరులు పాల్గొన్నారు.

### పంచాయతీరాజ్ అధికారుల హామీతో

## దీక్ష విరమించిన సిపియం నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మునిపంపుల-లక్ష్మాపురం మట్టి రోడ్డుకు బదులుగా బిటి రోడ్డు నిర్మాణం చేసి ప్రజల తీవ్రమైన సమస్యను పరిష్కరించాలని, మునిపంపుల గ్రామంలో సిపియం చేపట్టిన నిరాహారదీక్ష మంగళవారంనికి5వ రోజున పంచాయతీరాజ్ డిఇ అలంపల్లి శ్రీనివాస్,ఎఇ గాలయ్య దీక్షా శిభిరానికి వచ్చి దీక్ష విరమింపజేశారు.దీక్షలో కూర్చున్న నాయకులు అందించిన వినతిపత్రం స్వీకరించి అనంతరం మాట్లాడుతూ, గత కాలం నుండి బిటి రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నది వాస్తవమేఅని 5 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపించామని నిధులు మంజూరి కాగానే మొదటి ప్రాదాన్యతగా రోడ్డుకు నిదులు కేటాయించి త్వరలోనే బిటి రోడ్డు వేయిస్తామని హామి ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈకార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు అనేక సంవత్సరాలుగా గుంతలమయంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున స్వచ్ఛందంగా గ్రామ ప్రజలు ఐదు రోజుల పాటు పోరాటం చేస్తే స్పందించి దీక్షాశిభిరంకు వచ్చి హామీఇచ్చిన పంచాయతీరాజ్ అధికారులకు దన్యవాదాలు అన్నారు. వెంటనే ప్రతిపాదనల తగినట్టుగా రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని అనేక వర్గాల ప్రజలు ఎదూర్కొనే సమస్యను పరిష్కరించాలని, లేని పక్షంలో సంబందిత గ్రామ ప్రజలను సమీకరించి మరో పోరాటం చేస్తామని,మేక అశోక్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,మండల కమిటి సభ్యులు జంపాల అండాలు,కల్లూరి నగేష్,శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్ గ్రామ నాయకత్వం ఉంద్రాతి నర్సింహ్మా,యండి మైనొద్దిన్, గునుగుంట్ల సత్యనారాయణ,జోగుల శ్రీనివాస్,తాళ్ళపల్లి జితేందర్, జంపాల ఉమాపతి, తొలుపునూరి చంద్రశేఖర్,భూడిద భిక్షం,పులిపలుపుల నాగార్జున, నోముల రమేష్,కుక్కడంపు స్వామి,మేడి బాషయ్య,సిరిశాల యాదగిరి, అప్పం సురేందర్,ఆకుల మల్లమ్మ,శేఖర్,ఎడ్ల ధనమ్మ, బొడ్డుపల్లి సంధ్య,ఖలిమొద్దిన్, హరికృష్ణ, వస్కుప్పల ఎల్లయ్య,నోముల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగనివ్వం

## – ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



సంస్తాన్ నారాయణపురం మేజర్‌న్యూస్ః మండల పరిదిలోని జనగాం గ్రామములో గ్రంథాలయంను ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ప్రారంబించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాటలాడుతు నిజమైన జర్నలిస్టులకు అన్యాయం జరగనివ్వం అని తెల్పారు. అదేవిదంగా వార్తలు రాయకుండ ఐదువేలకు,పదివేలకు అక్రిడేషన్ కార్డు కోనుగొలు చేసిన వారు ఎప్పటికి జర్నలిస్టులు కాలేరని,సమాజంపై అవగాహన ఉండి వార్తలు రాసే వారే నిజమైన జర్నలిస్టులు అని అన్నారు. గ్రంథాలయం జ్ఞానంను అందిస్తున్నదని,అందుకే ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని తెల్పారు. విద్యార్దులు డాక్టర్లు,ఇంజనీరుల కోర్సుకు సంబందించిన కోర్సులే కాకుండ అనేక కోర్సుల వైపు దృష్టి సారించాలని తెల్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు అనేక సమస్యలు ఉన్నమాట నిజమేనని,కాని గతంలో ఏ ప్రభుత్వం కూడ దృష్టి సారించలేదని అన్నారు. ప్రస్తుత కాంగ్రేస్ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించినదని తెల్పారు. చిన్నపెద్ద పత్రికలు అని తేడా అనకుండ అందరికి సమ న్యాయం జరిగేటట్టు చూస్తామని తెల్పారు. త్వరలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఒక కమీటిని ఏర్పాటు చేయడం జరుగుతందని తెల్పారు. ఈ కార్యక్రమములో ఎస్ఐ జగన్,డిటి మమత ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్ పింగళి కవితఆరెడ్డి,పౌండేషన్ సభ్యులు నాగమోహన్,ఎండి రెహమాన్,ఎర్ర మల్లేష్,చంద్రశేఖర్ పాల్గోన్నారు.

### షరతులు లేకుండ

# ప్రతి రైతుకు రూ॥2లక్షల రైతు రుణమాఫీ చేయాలి

## – మాటూరి బాలరాజు



భువనగిరి మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ,ప్రతి రైతుకు ఏలాంటి షరతులు లేకుండ రూ॥2లక్షల రైతు రుణమాఫీని చేయాలని కోరుతు తెలంగాణ రైతు సంఘం ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యలయం వద్ద ధర్నాను రైతు సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి మాటూరి బాలరాజు తెల్పారు. ఈ సందర్బంగా కలెక్టర్ కార్యలయం వద్ద జరిగిన ధర్నా కార్యక్రమములో పాల్గోన్ని మాటలాడుతు రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఐటి రిటర్స్,తెల్ల రేషన్ కార్డు లాంటి షరతులతో ఇబ్బందులకు రైతులను గురి చేస్తున్నారని అన్నారు. రైతులు రైతు రుణమాఫీ కాకుండ ప్రతి రోజు బ్యాంకులు,అధికారుల చుట్టు తిరుగుతున్నారని తెల్పారు. అర్హత ఉన్న ప్రతి రైతుకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసారు. ఇప్పటికి రాష్ట్రంలో 50శాతం రుణమాఫీ కాలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 31వేల కోట్లకు పైగ రుణమాఫీ చేస్తానని చెప్పి,కేవలం 26వేల కోట్లు మాత్రమే కేటాయించి అందులో 1793 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసారని తెల్పారు. జిల్లాలో 20 సహకార బ్యాంక్‌లు ఉండగా కేవలం సగం మందికి మాత్రమే రుణమాఫీని చేసారని తెల్పారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మేక ఆశోక్ రెడ్డి మాటలాడుతు మోత్కూర్ సహకార బ్యాంక్ ద్వార 876 మందికి రుణమాఫీ కావల్సి ఉండగా 318 మందికి మాత్రమే చేసారని తెల్పారు. తుర్కపల్లి సహకార బ్యాంక్‌లో 1040మంది ఉండగా 677 మందికి మాత్రమే రుణమాఫీ చేసారని తెల్పారు. అందరికి రుణమాఫీ చేసి ఇచ్చిన హమీని నేరవేర్చాలని డిమాండ్ చేసారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్‌కు జిల్లా వ్యవసాయ అధికారి నీలిమకు వినతి పత్రంను అందజేసారు.

**దామరచర్ల :** దామరచర్ల మండల కేంద్రంలో మంగళవారం నాడు సీపీఎం పార్టీ,






ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దామచర్ల మండల వ్యవసాయ అధికారికి ప్రతి రైతు ఖాతాలో రెండు లక్షల రుణమాఫీ నిధులను జమ చేయాలని మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి మాలోత్ వినోద్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాకుండా మాట తప్పి రుణమాఫీ విషయంలో కొన్ని షరతులు పెట్టి కట్ ఆఫ్ డేట్ అని ఆధార్ కార్డు అని, రేషన్ కార్డు లింకులు పెట్టి ఏకకాలంలో చేస్తామని చెప్పి మూడు విడుదల మార్చినప్పటికీ రాష్ట్రంలో 45శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ వర్తించిందని, ఇంకా 55 శాతం మంది రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. వెంటనే ప్రభుత్వం అందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రెన్యువల్‌చేయని ఎన్‌పిఎ అయిన రైతులకు కూడా రెండు లక్షల రుణమాఫీ వర్తించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో బాధిత రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్, రైతు సంఘం నాయకులు ఎర్రా నాయక్, సిఐటియు నాయకులు దయానంద్ పార్టీ మండల పార్టీ కమిటీ సభ్యులు ఖజా మోహినుద్దీన్, విజయ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



**నల్గొండ టౌన్ :** రెండు లక్షల వరకు రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసి అమలులో అనేక నిబంధనలు విధించి రైతుల సంఖ్య కుదింపు చేయడం సరి కాదని షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని ఆగస్టు 29 జిల్లా కలెక్టర్ కార్యాల యం వద్ద రైతులు ధర్నా జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. షరతులు లేని రుణ మాఫీ కోసం ఆగస్టు 29 గురువారం నాడు కలెక్టరేట్ ఎదుట ఉదయం 11 గంటలకు రైతు ధర్నా విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు రోజుకు ప్రకటన చేయడంతో రైతుల్లో గందరగోళం నెలకొంది అని తుది విడత గడువు ప్రకటించి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి అని డిమాండ్ చేస్తూ ఆగస్టు 29 గురువారం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున రైతాంగం పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు 22 లక్షల రైతు ఖాతాలో 17వేల 933 కోట్లు జమ చేసినట్లుగా ప్రభుత్వం ప్రకటించింది ఎన్నికల నాడు ఏకకాలంలో 2 లక్షల రూపాయలు వరకు రైతు రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేసి ఆచరణలో రైతు రుణమాఫీ 40 శాతం కూడా పూర్తి చేయలేదు అన్నారు. రాష్ట్రంలో 40 లక్షలు రైతుల అర్హులుగా ఉంటే కేవలం 22 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ అయిందని అన్నారు. మండల ఏ.ఓ. బ్యాంకులు, సోసెటి వారీగా పరిశీలిస్తే కొన్నిచోట్ల పది పదిహేను శాతం కూడా రుణమాఫీ కాలేదు. రాష్ట్ర ప్రభుత్వం జూలై 15 రుణమాఫీ కోసం విడుదల చేసిన జీవో 567 సవరించి రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి అని రెండు లక్షల రూపాయలు పైన అప్పు ఉన్న దానితో సంబంధం లేకుండా ప్రభుత్వం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతు బంధు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలకు జమ జరిగినప్పుడు రుణమాఫీలో సాంకేతిక సమస్యలు అంటూ కాలయాపన చేయడం సరికాదు అని రాంబాబు అన్నారు. రుణమాఫీ కాక కొందరు రైతులు, రుణమాఫీ వచ్చి తిరిగి రుణాలు మంజూరు కాక మిగతా రైతులు పొలాలు వదిలి బ్యాంకులు చుట్టూ, వ్యవసాయ శాఖ కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు అని అన్నారు. తుది విడత గడువు ప్రకటించి ఆలోపు బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 29 గురువారం ఉదయం 11గంటలకు నల్లగొండ కలెక్టరేట్ ఎదుట రైతు ధర్నాలో రైతులు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది. ఆ బాధలు ఏంచేస్తే పోతాయో లక్ష్యం నిర్ణయించుకోవాలి. బాధలు లేని సమాజం కోసం పాటు పడాలి. ఏదీ తనంత తానై నీదరికిరాదు శోధించి సాధించాలి అదే ధీరగుణం అంటాడు శ్రీశ్రీ. అందుకే ఆదర్శ సమాజ నిర్మాణానికి అందరం అంకితమవుదాం. అలిశెట్టి ప్రభాకర్ అన్నట్టు అన్నం ముద్దలాంటి ఆశయాన్ని అందరం కలిసి, పంచుకుందాం. యుద్ధరంగమైన జీవితాన్ని ఒక్కటిగానే ఎంచుకుందాం.

జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలువుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి.

# సాయంకాలం వేళ గాలం చేతపట్టిన ఎమ్మెల్యే వేముల



నకిరేకల్ మేజర్ న్యూస్ః నిత్యం జనంతో మమేకమయ్యే నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం నాడు ఓ సరదా సన్నివేశంలో భాగస్వామ్యం అయ్యారు. నకిరేకల్ పట్టణంలోని పెద్ద చెరువు వద్ద సాయంకాలం పూట వాకింగ్ వెళ్లిన ఎమ్మెల్యే అక్కడ గాలాలతో చేపలు పడుతున్న యువకులతో కలిసి సరదాగా తానుకూడా గాళం వేసి చిన్న నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ ముచ్చట పడ్డారు.

# ఎమ్మెల్యే కుంభంను కలిసిన కాంగ్రెస్ నాయకులు



బీబీనగర్, మేజర్,న్యూస్ ః తాజా మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,టంటం భార్గవ్‌లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి బీబీనగర్ పట్టణ సమస్యలను వివరించారు.పట్టణంలో రోజురోజుకు పెరిగిపోతున్న కెమికల్ కంపెనీల సమస్యలు,డంపింగ్ యార్డు,పెద్ద చెరువులో కలుస్తున్న మురికి నీటిని చెరువులో కలవకుండా చ ర్యల గురించి, అదేవిధంగా ఆంజనేయ స్వామి ఆలయం దగ్గర నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు అండర్‌డ్రైనేజీ ఏర్పాటు,పాత బిడ్జి చిన్నేరు వాగుపై రైల్వే వారు తొలగించిన కల్వర్టు పునరనిర్మాణంతో పాటు పలు సమస్యలను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సెప్టెంబర్ నెలలో బీబీనగర్ మండలకేంద్రానికి వచ్చి ప్రతి సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబిసీ కోఆర్డినేటర్ బింగి జంగయ్య యాదవ్,గొలనుకొండ భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# జిట్టా బాలకృష్ణారెడ్డిని పరామార్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ఃహైద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా ఆనారోగ్య కారణంగా చికిత్స తీసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డిని పరామార్శించి,అందుతున్న వైద్యంను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మరింత మేరుగైన వైద్యం అందించాలని వైద్యులకు తెల్పారు.త్వరగా కొలుకోవాలని భగంతున్ని భర్దించినట్టు తెల్పారు.ఆనంతరం వారి భార్యకు మనోధైర్యంను కల్పించారు.



# ఐ.ఎఫ్.డబ్ల్యూ.జే 78వ జాతీయ మహసభలను విజయవంతం చేయాలి

## – ఎండి షానూర్ బాబా



భువనగిరి మేజర్‌న్యూస్ఃసెప్టెంబర్–2వ తేదిన కర్ణాటకలో జరుగుతున్న ఐ.ఎఫ్.డబ్ల్యూ.జే 78వ జాతీయ మహసభలను విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు ఎవడి షానూర్ బాబా అన్నారు. ఈ సందర్బంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యుల సమావేశంలో పాల్గోని మాటలాడుతు దేశవ్యాప్తంగా సీదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కర్ణాటక రాష్ట్రంలోని తుంకూరు జిల్లా టిప్టూర్ రీజినల్ సెంటర్‌లో వచ్చే నెల 2వ తేదిన జాతీయ సమావేశం నిర్వహిస్తున్న సందర్బంగా ,ఈ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహమ్మద్ కాజ ఫసివుద్దీన్,జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నాబత్తిని మత్యాస్,జిల్లా ప్రదాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ రెహమాన్,జిల్లా కోశాదికారి బైరపాక సిరిల్,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టికోప్పల శ్రీనివాస్,పట్టణ ప్రదాన కార్యదర్శి శ్రీనివాసులు పాల్గోన్నారు.

# మధర్ తెరిస్సా జాతీయ అవార్డు–2024ను అందుకున్న బుషపాక శివ కుమార్




భువనగిరి, మేజర్‌న్యూస్ ః "సేవా హెల్పింగ్ హ్యాండ్"ఫౌండేషన్ అదినేత బుషపాక శివ కుమార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ అమరావతి నగరం హనుమంత గ్రంధాలయం, గాంధీనగర్‌లోని మధర్ తెరిస్సా సొసైటి స్వచ్చంద సంస్ద వ్యవస్దాపక అధ్యక్షులు మల్లాది ప్రసాద్ రావు ఆద్వర్యంలో మధర్ తెరిస్సా జయంతి మరియు మధర్ తెరిస్సా సొసైటి రెండవ జయంతి సందర్బంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిస్సా, తమిళనాడు,కేరళ రాష్ట్రాలలో ఎన్జీవోలకు,సామాజిక సేవకులకు అందిస్తున్న ఈ అవార్డును, తెలంగాణ రాష్ట్రంలోని యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని "సేవా హెల్పింగ్ హ్యాండ్స్"అధినేత బుషపాక శివ కుమార్ చేస్తున్న సేవా కాన్యక్రమాలను గుర్తించి, ఈ అవిర్డును అందించడం జరిగినదని తెల్పారు. ఈ సందర్బంగా బుషపాక శివ కుమార్ మాటలాడుతు తమ సంస్ద చేస్తున్న సేవా కార్యక్ర మాలను గుర్తించి తమకు "మధర్ తెరిస్సా జాతీయ అవార్డు–2024"ను అందించి నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదంలు తెల్పారు.తమ సంస్ద కార్యక్రమాలలో పాల్గోన్న తమ సభ్యులకు ఈ అవార్డును అంకితం ఇస్తున్నట్టు తెల్పారు.

# రుణమాఫీ సమస్యలపై ఆరా

## క్షేత్రస్థాయి పరిశీలిన

## ప్రత్యేక యాప్‌లో నమోదు

శాలిగౌరారం మేజర్ న్యూస్ః రుణమాఫీ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పంట రుణమాఫీ పేరిట ప్రత్యేకంగా యాప్ రూపొందించిందని జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని అడ్లూర్ గ్రామంలో రైతుల ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయి సమాచారాన్ని తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో





ఇప్పటివరకు 740 కోట్లు మాఫీ సొమ్మును ప్రభుత్వం రైతు వారి ఖాతాల్లో నేరుగా జమచేసిందని తెలిపారు. అక్కడక్కడ సాంకేతిక సమస్యలు బ్యాంకు స్టాఫ్ తక్కువ వలన 2 లక్షల మంది రైతులకు రుణమాఫీ అందలేదని ఫిర్యాదులు అందాయని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా మండలం వారిగా మండల వ్యవసాయ అధికారిని నోడల్ అధికారులుగా నియమించి రుణమాఫీ జమకాని రైతులు దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సౌమ్య శృతి, ఎఈవోలు శ్రావణ్ కుమార్, అశ్విని రైతులు బండి వీరయ్య, నల్గొండ వీరయ్య పాల్గొన్నారు.

# పిడిఎస్‌యు ద్వారానే విద్యార్థుల సమస్యల పరిష్కారం

## విద్యార్థి అమరవీరుల స్పూర్తితో విద్యారంగ సమస్యలపై పోరాడుదాం




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్‌యు 50 వసంతాల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజద్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం, విద్యార్థి హక్కులు కాపాడడం కోసం అలుపెరుగని విద్యార్థి ఉద్యమాలు కొనసాగిస్తున్న విద్యార్థి సంఘం పిడిఎస్‌యు అని అన్నారు. దేశంలో పేదలు అట్టడుగు వర్గాలకు చెందినటువంటి విద్యార్థులందరికి సమానమైన శాస్త్రీయమైన విద్యను అందించాలని విద్యార్థి ఉద్యమాల్ని కొనసాగిస్తుందని అన్నారు. విద్యార్థి హక్కులు, విద్యార్థి ఉద్యమాల బలోపేతం కోసం కృషి చేసినటువంటి క్రమంలో రాజ్యం ప్రగతిశీల విద్యార్థి నాయకులను చిత్రహింసలకు గురిచేసి, నిర్బంధాన్ని పెట్టి ఎన్‌కౌంటర్లు చేసినా మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్న విద్యార్థిం సంఘం పిడిఎస్‌యు అని వారు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కర్ణాకర్, పిడిఎస్‌యు జిల్లా నాయకులు సురం విజయ్, అశోక్, చక్రవర్తి, యశ్వంత్, త్రివేణి, నవ్య రాకేష్, నరేందర్, తనుష్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఈవో భిక్షపతి



నిడమనూర్, మేజర్‌న్యూస్ : నిడమనూర్ మండలం తుమ్మడం జెడ్పిహెచ్ఎస్ జిల్లాలో విద్యాశాఖ అధికారి బి.భిక్షపతి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న బేస్ లైన్ టెస్ట్ తదితర అంశాలను పరిశీలించి కొంత మంది విద్యార్థులతో చదివించారు. అనంతరం పదో తరగతి గదిలో ఇంగ్లీష్ పాఠ్యాంశాలను, బోధన విధానాన్ని పరిశీలించి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. వెంకన్న, సీనియర్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదిరెడ్డి, అనిల్ కుమార్, రవీందర్ రెడ్డి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

### నియోజకవర్గానికి మంజూరైన

# ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ని తుంగతుర్తిలోనే ఏర్పాటు చేయాలి

### నియోజకవర్గ నాయకులు తడక మల్ల రవి



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం తుంగతుర్తి నియోజకవర్గానికి నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను నియోజకవర్గ కేంద్రం తుంగతుర్తి లోనే ఏర్పాటు చేయాలని తుంగతుర్తి మండల ప్రజలు మరియు నియోజకవర్గ నాయకులు తడకమల్ల రవికుమార్ కోరినారు. మంగళవారం మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలిపి తహాశీల్దార్ కంట్లమయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, తుంగతుర్తి విద్య, వైద్యం, రవాణా ఇలా అన్ని రంగాల్లో వెనుకబడిందని, తుంగతుర్తి ప్రాంత అభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరిస్తూ నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కోసం స్థానిక ఎమ్మెల్యేను, జిల్లా కలెక్టర్‌ను కలవనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బొంకూరి మల్లేష్, బొజ్జ సాయికిరణ్, గడ్డం సోమేష్, కొండగడుపుల వెంకటేష్, తడకమళ్ళ మల్లికార్జున్, పడమటి మధు, బొంకూరి నాగరాజు, చింతకుంట్ల సురేష్, తడకమల్ల మధు, కడియం గోపి, కొండగడుపుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా పై సీఎంకి లేఖ రాసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన హైడ్రా వ్యవస్థ, దాని పనితీరు మీద ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసారు. హైడ్రా పై ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారని చెరువులు, కుంటలు కాపాడుకోవడానికి హైడ్రా తరహా వ్యవస్థను జిల్లాలో కూడ ఏర్పాటు చేయాలని ప్రజల నుండి వస్తున్న డిమాండ్‌ను లేఖ ద్వారా బీర్ల ఐలయ్య, రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేయడం జరిగింది.

# జిట్టా బాలకృష్ణ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే, ఎంపీ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సికింద్రాబాద్ యశోద హాస్పిటల్‌లో అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పరామర్శించారు. జిట్టా బాలకృష్ణ రెడ్డికి అందిస్తున్న వైద్య వివరాలను యశోద డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని చెప్పారు.

# విద్యార్థులకు బెల్టుల పంపిణీ



చింతపల్లి, మేజర్ న్యూస్ : చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చయ్య, పిఈటి వేదవతి ప్రమోషన్ లపై మర్రిగూడ హైస్కూల్ వెళ్లిన కూడా పాఠశాల విద్యార్థులకు 120 బెల్టులు మంగళవారం అందజేయడం హర్షించదగ్గ విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్ రావు అన్నారు. పాఠశాల నుండి ప్రమోషన్ లపై వెళ్లిన తమ స్వంత ఖర్చులతో బెల్టులు సమకూర్చి విద్యార్థులకు అందించాలనే గొప్ప సంకల్పం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ గిరిజన చైర్మన్‌కు సన్మానం

### కట్టెల శివ కుమార్



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : లంబాడా హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బెల్లం నాయక్ తేజావత్ తెలంగాణ రాష్ట్రం షెడ్యూల్ ట్రైబల్ కోపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ సక్రునాయక్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా అంబేద్కర్ భవనం నందు ఏర్పాటుచేసిన సన్మాన సభకు వెళ్లి డాక్టర్ బెల్లయ్యనాయక్ తాజావత్‌ని ఘనంగా సన్మానించిన ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివ కుమార్ ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు సురేందర్ నాయక్ బీసీ రాజ్యాధికార సమితి నాయకులు మార్గం సతీష్, సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్, జిల్లా కన్వీనర్ అల్లంపల్లి కొండన్న, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల శివతేజ, వర్కింగ్ ప్రెసిడెంట్ వంగూరు సునీల్, బాకీ తరుణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఘనంగా శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవి దేవాలయ

# విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను ఈనెల 28 నుండి సెప్టెంబరు ఒకటి వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు దేవాలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కట్కూరి పాండు తెలిపారు. మంగళవారము ఉత్సవాల సమాచార వాహనానికి వారు జెండా ఊపి ప్రారంభించారు. దేవాలయ పునర్నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షులు కొయ్యడ నరసింహ గౌడ్, గునిగంటి మల్లేష్ గౌడ్, తండ వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు డబ్బికార్ సాహెప్, భోగ చంద్రశేఖర్, మంగళపల్లి రాజా రమేష్, ప్రధాన కార్యదర్శి బొడిగె లింగం గౌడ్, కోశాధికారి మాటూరి రామకృష్ణ ముదిరాజ్, సహాయ కార్యదర్శిలు బొడిగె బాబు, శెట్టి శ్రీనివాస్, కీర్తి భాస్కర్, వంగూరి పాండు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం

భువనగిరి మేజర్‌న్యూస్ః బిజెపి సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశంను ఆలేరు నియోజక వర్గం యాదగిరిగుట్టలోని మున్నూరు కాపు భవనంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిధిగా జాతీయ ఓబీసీ మోర్చా రాజ్యసభ సభ్యులు ,విప్ డా॥లక్ష్మణ్,మాజీ ఎంపి బూర నర్సయ్య గౌడ్,హాజరై జ్యోతి ప్రజ్వలన చేసారు. అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమమును ప్రారంబించారు.



# అభాగ్యులకు అండగా సీఎం సహాయనిధి

నకిరేకల్, మేజర్‌న్యూస్ః అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయనిధి నిలుస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నాడు నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకి చెందిన అనుముల పద్మకు సీఎం సహాయనిధి కింద మంజూరైన 2 లక్షల రూపాయల చెక్కును నేడు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

